

శాయంపేటలో మాట్లాడుతున్న జడ్పీటీసీ పోలీసు ధర్మారావు

## 'చల్లా' గెలుపుతోనే గ్రామాలు అభివృద్ధి

**విలీన గ్రామాల ఇన్‌చార్జి చింతం సదానందం**

గీసుగొండ, అక్టోబర్ 27 : ఎమ్మెల్యేగా చల్లా ధర్మారెడ్డి గెలిచిన తరువాత గ్రామాలు అభివృద్ధి చెందాయని విలీన గ్రామాల బూత్ కమిటీల ఇన్‌చార్జి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చింతం సదానందం తెలిపారు. గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ కీర్తినగర్‌కాలనీ, గరీబ్‌నగర్ కాలనీలో శుక్రవారం బూత్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ విలీన గ్రామాల నుంచి ధర్మారెడ్డికి మెజార్టీ వచ్చేలా కృషి చేయాలన్నారు.

**కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు నమ్మొద్దు..**

ఎన్నికల్లో ఓట్ల కోసం కాంగ్రెస్, బీజేపీ నాయకులు చెప్పే మాటలు నమ్మి మోసపోవద్దని జడ్పీటీసీ పోలీసు ధర్మారావు, మండల పార్టీ అధ్యక్షుడు వీరగోని రాజుకుమార్ అన్నారు. గీసుగొండ మండలంలోని బొడ్డు చింతలపల్లి, వంచనగిరి, శాయంపేట, ఊకల్, మరియపురం, గంగదేవిపల్లి గ్రామాల్లో శుక్రవారం జరిగిన బీఆర్ఎస్ బూత్ కమిటీల సమావేశాల్లో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం జరగాలంటే సీఎం కేసీఆర్‌ను, ధర్మారెడ్డిని గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సుంకరి మనీషాశివకుమార్, ఆకులపల్లి మనోహర్, ఆయా గ్రామాల సర్పంచులు కేదాసి అనిల్, రాజబోయిన రజిత, నాగదేవత, అల్లం బాలిరెడ్డి, గోనె మల్లారెడ్డి, సమన్వయ కమిటీ సభ్యులు పూంద్రు జైపాల్‌రెడ్డి, బోడకుంట్ల ప్రకాశ్, జక్కు మురళి, మల్లారెడ్డి, ముంత రాజయ్య, డోలి చిన్ని, రడం భరత్, అంకతీ నాగేశ్వర్‌రావు, మండల యూత్ అధ్యక్షుడు శిరిశే శ్రీకాంత్, మండల కార్యదర్శి చల్లా వేణుగోపాల్‌రెడ్డి, వంచనగిరి సొసైటీ చైర్మన్ రవీందర్, దళిత బంధు కన్వీనర్ కోటా ప్రమోద్, నాయకులు కొంగర చంద్రమౌళి, అజార్, రాజేందర్, రవి, చంటి, సంపత్, ధనుంజయ, అశోక్, నర్సింగరావు పాల్గొన్నారు.



చౌళ్లపల్లిలో మృతుల కుటుంబాలను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే ధర్మారెడ్డి

## కార్యకర్తల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటా

**పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

ఆత్మకూరు, అక్టోబర్ 27 : బీఆర్ఎస్ పార్టీలో ఉంటూ పార్టీ కోసం పనిచేస్తూ అకాల మరణం చెందిన కార్యకర్తల కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటానని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం ఆత్మకూరు మండలం చౌళ్లపల్లి గ్రామంలో ఆదరసాని నరేందర్, పూజారి రాములు, ఈసంపెల్లి సాయమ్మ, వలుగుల నర్సయ్య, వలుగుల వెంకటమ్మ, కొమ్ము ఐలయ్య, కంచ రఘుపతి వివిధ కారణాలతో మృతి చెందారు. కాగా ఆయా కుటుంబాలను ధర్మారెడ్డి పరామర్శించారు. మృతుల చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. మండలంలోని అక్కంపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు నూనె మొండయ్య ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడ్డాడు. మొండయ్యను ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. చౌళ్లపల్లిలో పరామర్శించిన వారిలో రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ రవీందర్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి, ఉపసర్పంచ్ పూజారి స్వప్నా రాజ్‌కుమార్, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మోరె మహేందర్, బీఆర్ఎస్ నాయకులు గుర్రం వేణు ఉన్నారు.

**బాధితులకు ఎమ్మెల్యే చల్లా పరామర్శ**

గీసుగొండ, అక్టోబర్ 27 : గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ గొర్రెకుంటకు చెందిన రవికుమార్, గీసుగొండ మండలం నందనాయక్‌తండా గ్రామానికి చెందిన ధరంసోత్ దస్రులు వివిధ కారణాలతో గాయాలపాలై వరంగల్ ఎంజీఎం దవాఖానలో చికిత్స పొందుతున్నారు. శుక్రవారం వారిని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఎంజీఎంకి వెళ్లి పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే వైద్యులకు సూచించారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలు

దామెర, అక్టోబర్ 27: ఓగులాపురం ఎస్సారెస్పీ కెనాల్ బ్రిడ్జి వద్ద టూవీలర్‌ను లారీ ఢీకొట్టిన ఘటనలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడిన ఘటన శుక్రవారం జరిగింది. ఆత్మకూరు మండలం కామారం గ్రామానికి చెందిన లక్కర్సు కృష్ణమూర్తి ద్విచక్రవాహనంపై హనుమకొండకు వెళ్తున్నాడు. ఈ క్రమంలో హనుమకొండ నుంచి గుడెప్పాడ్ వైపు వెళ్తున్న లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో కృష్ణమూర్తి కాలు నుజ్జునుజ్జైంది. కృష్ణమూర్తిని స్థానికులు చికిత్సకోసం వరంగల్‌కు తరలించారు.

# గులాబీ జెండా ఎగురడం ఖాయం

- పరకాల నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి గెలుపు తథ్యం
- బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు
- గ్రామాల్లో 'చల్లా' గెలుపు కోరుతూ ప్రత్యేక సమావేశాలు



సంగెం : సమావేశంలో మాట్లాడుతున్న నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు

దామెర/నడికూడ/సంగెం, అక్టోబర్ 27 : పరకాల నియోజకవర్గంపై గులాబీ జెండా ఎగురడం ఖాయమని బీఆర్ఎస్ ప్రజాప్రనిధులు, నాయకులు స్పష్టం చేశారు. శుక్రవారం ఆయా మండలాల్లోని పలు గ్రామాల్లో ముఖ్య కార్యకర్తలతో బూత్ కమిటీ సమావేశాలు నిర్వహించారు. దామెర మండలంలోని ఊరుగొండ, కోగిల్వాయి గ్రామాల్లో బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశాలు మండలపార్టీ అధ్యక్షుడు గండు రామకృష్ణ అధ్యక్షతన జరిగాయి. ముఖ్యఅతిథిగా ఎంపీపీ కాగితాల శంకర్ హాజరయ్యారు. నడికూడ మండలంలోని ధర్మారం, రామకృష్ణాపురం, కంఠాత్మకూర్, నర్సక్కపల్లి గ్రామాల బీఆర్ఎస్ గ్రామ కమిటీల అధ్యక్షతన ముఖ్యకార్యకర్తల సమావేశాలు జరిగాయి. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి నందికొండ గణపతిరెడ్డి హాజరయ్యారు. సంగెం మండలంలోని గవిచర్ల, కాపులకనిపర్తి, గుంటూరుపల్లి, లోహిత, ఆశాలపల్లి, వెంకటాపూర్ గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన బీఆర్ఎస్ బూత్ కమిటీల సమావేశాలకు జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు హాజరయ్యారు. ఆయా సమావేశాల్లో వారు మాట్లాడుతూ రైతులకు రైతు బంధు, రైతు భీమా, 24గంటల కరెంటు, కల్యాణలక్ష్మి, ప్రభుత్వ ఆసుపత్రుల ఏర్పాటు, ఉద్యోగ నియామకాలు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. ఎన్నికలైన తరువాత మహిళలకు రూ.3వేల జీవన భృతి ఇవ్వనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసిన సీఎం కేసీఆర్‌ను ఆశీర్వదించాలని, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాయమాటలకు మోసపోవద్దని, ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. ఈ సందర్భంగా నడికూడలో బీఆర్ఎస్ బూత్ కమిటీలను ఏర్పాటు చేశారు. గ్రామాల వారీగా కన్వీనర్, కో కన్వీనర్‌ల వివరాలు వరుసగా ధర్మారంలో యాదంట్ల ప్రశాంత్, బాషిక మల్లేశ్, రామకృష్ణాపురంలో రాయిడి సాంబశివారెడ్డి, మార కరుణాకర్‌రెడ్డి, కంఠాత్మకూర్‌లో మంతపురి మహేశ్, ఆకుల వెంకటేశ్వర్లు, గుడికందుల రవీందర్, చింతిరెడ్డి వెంకట్రాంరెడ్డి, నర్సక్కపల్లిలో కానుగుల బంగారి బాబు, పాడి జీవన్‌రెడ్డి, పసుల సంజీవయ్య, నాగుర్ల బాబురావు, జన్ను స్వామి, ఎండీ నర్సయ్య, సింగబోయిన కుమారస్వామిలను ఎన్నుకున్నారు. కాగా దామెర మండలంలో వైస్‌ఎంపీపీ జాకీర్‌అలీ, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గట్ల విష్ణువర్ధన్‌రెడ్డి, గోగుల సత్యనారాయణరెడ్డి, ఎంపీటీసీ సంగనబోయిన మౌనికాకిరణ్, పీఏసీఎస్ డైరెక్టర్లు గుండా చంద్రమోహన్, దుబాసి అనీల్, మండల కో–ఆప్షన్ సభ్యులు సయ్యద్ అక్తర్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ముదిగొండ కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ పున్నం సంపత్, ఉపసర్పంచులు గోల్కొండ సాంబయ్య, జన్ను విద్యాసార్, గామపార్టీ అధ్యక్షుడు మేకల సంపత్, కునాటి సునీల్‌రెడ్డి, జిల్లా నాయకులు చిలివేరు నర్సయ్య, మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, ముప్పు రామస్వామి, చుక్క ప్రశాంత్, జన్ను సాంబయ్య, సుమన్, జన్ను మల్లయ్య, నడికూడ మండలంలో నందికొండ జయపాల్‌రెడ్డి, మచ్చ రవీందర్, కోడెపాక కరుణాకర్, తిప్పర్తి సాంబశివారెడ్డి, చందా కుమారస్వామి, భీముడి నాగిరెడ్డి, పర్నెం తిరుపతి, బొల్లె భిక్షపతి, సుధాటి వెంకన్న, గోల్కొండ సదానందం, మండల యూత్ అధ్యక్షుడు బొల్లారం అనిల్, కార్యదర్శి సురాబు శ్రీకాంత్, ఏఎంసీ డైరెక్టర్ పోచంపల్లి రఘుపతి, తిప్పర్తి ప్రశాంత్‌రెడ్డి, దోమ పవన్, సంగెం మండలంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి సారంగపాణి, రైతుబంధు సమితి మండల కన్వీనర్ కందకట్ల నరహరి, వైస్‌ఎంపీపీ బుక్క మల్లయ్య, మండల నాయకులు వీరాచారి, సమ్మయ్య, మల్లయ్య, మన్సూర్ అలి, దొనికెల శ్రీనివాస్, సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.



నడికూడ: మాట్లాడుతున్న దురిశెట్టి చంద్రమౌళి, పాల్గొన్న సమన్వయ సమితి సభ్యులు



దామెర : మాట్లాడుతున్న ఎంపీపీ కాగితాల శంకర్

## విపక్షాల విష ప్రచారాన్ని ప్రజలకు వివరించాలి

**పట్టణ సమన్వయ కమిటీ సభ్యుడు సోదా రామకృష్ణ**



సమావేశంలో మాట్లాడుతున్న సోదా రామకృష్ణ

పరకాల, అక్టోబర్ 27 : విపక్ష పార్టీలు తెలంగాణ ప్రజలను మభ్యపెట్టి, బీఆర్ఎస్ ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నాయని, వాస్తవాలను ప్రజలకు వివరించి వారి విష ప్రచారాన్ని తిప్పి కొట్టాలని కార్యకర్తలకు బీఆర్ఎస్ పట్టణ సమన్వయ కమిటీ సభ్యుడు సోదా రామకృష్ణ పిలుపునిచ్చారు. పట్టణంలోని 36,37,38,39, 40,42,43వ పోలింగ్ బూత్‌లలో నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో సోదా రామకృష్ణ పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను, అభివృద్ధిని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ముఖ్య కార్యకర్తలపై ఉందన్నారు. పరకాల గడ్డ, గులాబీ అడ్డ అని, అభివృద్ధికి నోచుకోని పరకాలను ఎమ్మెల్యే చల్లా అన్ని విధాలుగా అభివృద్ధి చేశారని తెలిపారు. పరకాలలో జరిగిన అభివృద్ధిని పట్టణ ప్రజలకు వివరించాలన్నారు. మూడో సారి బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని, పరకాలలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి విజయం ఖాయమన్నారు. విపక్షాలకు అసలు అభ్యర్థులే లేరని తెలిపారు. ఎవరెన్ని కుట్రలు చేసినా పరకాలలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి విజయాన్ని ఆపలేరని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మడికొండ శ్రీను, సమన్వయ కమిటీ సభ్యులు చందుపట్ల రాజేందర్‌రెడ్డి, నిప్పాని సత్యనారాయణ, పావుశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ ఏఎంసీ చైర్మన్ బండి సారంగపాణి, మున్సిపల్ వైస్‌చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, 6వ వార్డు కౌన్సిలర్ దామెర మొగిలి, బీఆర్ఎస్ నాయకులు చందుపట్ల తిరుపతిరెడ్డి, చందుపట్ల రాజేందర్‌రెడ్డి, పసుల రమేశ్, మేరుగు శ్రీశైలం, నల్లెల్ల అనిల్, నక్క చింజీవి, డీ నాగరాజు పాల్గొన్నారు.

## 'ఉపాధి' కూలీలకు పని కల్పించాలి

**జిల్లా అదనపు డీఆర్డీవో శ్రీనివాస్‌రావు**

శాయంపేట, అక్టోబర్ 27 : జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వేగవంతం చేయాలని, ప్రతి గ్రామంలో కనీసం రోజుకు యాభై మంది కూలీలకు పని కల్పించాలని జిల్లా అదనపు డీఆర్డీవో శ్రీనివాస్‌రావు ఆదేశించారు. మండలంలోని కొత్తగట్టు సింగారంలోని తహారాపూర్, శాయంపేట గ్రామాల్లోని నర్సరీలను శుక్రవారం ఆయన సందర్శించారు. గ్రామాల్లో నర్సరీల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం శాయంపేట మండల పరిషత్ హాల్‌లో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పనులను అన్ని గ్రామాల్లో చేపట్టాలన్నారు. మండలంలోని 24గ్రామాల్లో ప్రతి రోజు 1200మంది కూలీలకు పనులు కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. హరితహారంలో అందించే మొక్కలను నిబంధనల ప్రకారం పెంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడవో అమంచ కృష్ణమూర్తి, ఈజీఎస్ ఏపీవో అనీత, ఈసీ రమేశ్ తదితరులున్నారు.



నర్సరీ పనులను పరిశీలిస్తున్న అదనపు డీఆర్డీవో శ్రీనివాస్‌రావు